నిజం మా నైజం...!

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

RNI NO:TELTEL/2022/81794

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామక్రిష్ణ సంపుటి: 11 సంచిక: 436 గురువారం, 8 ఆగస్టు 2024 పేజీలు - 4 వెల : 3/-

C2 తెలంగాణ వాస్తవ తెలంగాణ తెలుగు దినపత్రిక...

మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..

నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..

సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన వాస్తవ తెలంగాణ

విలేఖరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న వాస్తవ తెలంగాణ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా విలేఖరులు, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ (పురుషులు లేదా స్త్రీ) కావలెను.

call:8499902850

www.vasthavatelangana.com

vasthavatelangana@gmail.com

అనుభవం ఉన్న వారికి ప్రాముఖ్యత

## సునీతా విలియమ్స్ భూమిపైకి తిరిగి వచ్చేది 2025 ఫిబ్రవరిలోనే..!



నాసాకు చెందిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్‌తో పాటు బారీ విల్మోర్ బోయింగ్‌కు చెందిన స్పేస్‌షిప్‌లో ఇంటర్‌నేషనల్ స్పేస్‌స్టేషన్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. స్టార్‌లైనర్ స్పేస్‌షిప్‌లో సాంకేతిక కారణాలతో అక్కడే చిక్కుకుపోయారు. అయితే, ఇద్దరు వ్యోమగాములు ఇప్పట్లో తిరిగి వచ్చే అవకాశం లేదని తెలుస్తున్నది. ఈ క్రమంలో అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా కీలక ప్రకటన విడుదల చేసింది. బోయింగ్ స్టార్ లైనర్‌లో వెళ్లిన ఇద్దరు వ్యోమగాములను తిరిగి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేసిన సమయంలో ఉన్న ఆప్షన్‌ను పరిశీలించినట్లు నాసా తెలిపింది. సునీతా విలియమ్స్, బారీ విల్మోర్‌ను స్టార్‌లైనర్ జూన్ 5న ఇంటర్‌నేషనల్ ఐఎస్ఎస్‌కు తీసుకు వెళ్లింది. ఎనిమిది రోజుల మిషన్‌ను పూర్తి చేసుకొని మళ్లీ భూమి మీదకు రావాల్సి ఉంది. అయితే, హీలియం లీక్‌తో పాటు థ్రస్టర్ లోపం కారణంగా వ్యోమగాములు తిరిగి రావడం వాయిదాపడింది. బోయింగ్ సంస్థకు ఇదే తొలి మిషన్. సునీతా విలియమ్స్, బారీ విల్మోర్ రెండు నెలలుగా అంతరిక్షంలోనే చిక్కుకుపోయారు. వీరిని తిరిగి తీసుకువచ్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించింది. ఇద్దరు 2025 ఫిబ్రవరిలో మాత్రమే భూమిపైకి తిరిగి వచ్చేందుకు అవకాశం ఉన్నట్లుగా నాసా పేర్కొంది. స్పేస్ ఎక్స్ ప్లాన్‌ను ఇందులో భాగం చేసినట్లు తెలిపింది. కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ మేనేజర్ స్టీవ్ స్టిచ్ మాట్లాడుతూ.. ఇద్దరు వ్యోమగాములను తిరిగి తీసుకురావడం తమ మొదటి ప్రాధాన్యత తెలిపారు. ఎలాన్ మస్క్ కంపెనీ స్పేస్‌ఎక్స్‌తో నాసా పని చేస్తుందని పేర్కొన్నారు. స్పేస్‌ఎక్స్ క్రూ డ్యాగన్ షిఫ్‌తో తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొంది. స్పేక్స్ క్రూ-9 మిషన్‌లో ఇద్దరు వ్యోమగోములతో క్రూ డ్రాగన్‌ను పంపేందుకు అవకాశం ఉంది. దీని ప్రయోగం సెప్టెంబర్‌లో ఉండవచ్చని తెలుస్తున్నది. దాంతోనే సునీత విలియమ్స్, విల్మోర్‌ను భూమిపైకి తీసుకురావాలని నాసా భావిస్తున్నారు. స్టార్‌లైనర్‌లోనే తీసుకురావాలా? లేకపోతే క్రూ డ్రాగన్‌ను ఉపయోగించాలా? అనే విషయంపై త్వరలోనే నిర్ణయం తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు తెలిపాయి.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 హెల్ప్ లైన్ నంబర్ : భట్టి విక్రమార్క



హైదరాబాద్ ,సుదినం న్యూస్ : హైదరాబాద్ మహా నగరంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 హెల్ప్ లైన్ నంబర్‌తో పాటు పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. సమావేశం ముగిసిన అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఫార్మా, బయోటెక్, ఇతర సర్వీస్ రంగాల్లో హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడానికి మల్టీ నేషనల్ కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ నగరంలో వినియోగదారులందరికీ నాణ్యతతో కూడిన విద్యుత్‌ను సరఫరా చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు ఎక్కడా అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారుల సేవల కోసం ఏర్పాటు చేసిన 1912 హెల్ప్ లైన్‌కు విస్తృత ప్రచారం కల్పించనున్నట్లు తెలిపారు. 108 తరహాలో విద్యుత్ సంస్థ హెల్ప్ లైన్ సేవలను విస్తృతం చేస్తామన్నారు. గాలి పీల్చుకోవడం ఒక నిమిషం ఆగిపోతే ఎంత ప్రమాదమో విద్యుత్తు స్తంభిస్తే అంతే ప్రమాదంగా ప్రజలు భావిస్తున్నారని.. మారిన కాలానికి అనుగుణంగా విద్యుత్ సిబ్బంది సేవలు పెరగాలని డిప్యూటీ సీఎం సూచించారు. విద్యుత్ శాఖ సేవా దృక్పథంతో పనిచేస్తుంది.. సమాజానికి వెలుగులు ఇచ్చే శాఖలో పని చేస్తున్నామనే భావన ఉద్యోగుల్లో ఉండాలి. ఆ భావన కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మాకు బేషజాలు లేవు.. ఎంత చిన్నవారు సమస్యలు చెప్పిన వినడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పదోన్నతులు బదిలీలకు సంబంధించిన కార్యాచరణ వెంటనే చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించామని భట్టి విక్రమార్క తెలిపారు.

## బంగ్లా కొనసాగుతున్న హింసాకాండ

### కీలక వ్యాఖ్యలు చేసిన భారత విదేశాంగ శాఖ



బంగ్లాదేశ్ కొనసాగుతున్న హింసాకాండ మధ్య భారత విదేశాంగశాఖ కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్‌కు సంబంధించినంత వరకు బంగ్లాదేశ్ పౌరుల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తుందని విదేశాంగ స్పష్టం చేసింది. శాంతిభద్రతల పునరుద్ధరణ కోసం ఆశిస్తున్నామని పేర్కొంది. బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతున్న దాడులకు సంబంధించి విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ విదేశాంగ మంత్రి ఈ విషయాన్ని స్వయంగా తెలుసుకున్నారన్నారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీల పరిస్థితిపై సమాచారం తీసుకుంటున్నామని.. బంగ్లాలోని కొన్ని సంఘాలు మైనారిటీలకు సహాయం చేస్తున్నాయని మాకు సమాచారం అందిందన్నారు. ఆయా చర్యలను స్వాగతిస్తున్నామని.. అయితే, బంగ్లాదేశ్‌లో శాంతిభద్రతలు పునరుద్ధరించాలని చెబుతున్నామన్నారు. పౌరులందరికీ భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేయాలనుకుంటున్నామన్నారు. రెండు దేశాల ప్రయోజనాలను కాపాడేందుకు ఇది చాలా ముఖ్యమన్నారు. బంగ్లాదేశ్‌లో తాజా పరిస్థితులపై రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ మళ్లీ బంగ్లాదేశ్‌లో పరిస్థితి దిగజారుతోందన్నారు. సాయంత్రం బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు సమాచారం ఉందన్నారు. ప్రమాణ స్వీకారోత్సవంలో భారత్ తరఫున తమ రాయబారి సైతం పాల్గొంటారన్నారు. బంగ్లాదేశ్ పౌరుల భద్రత భారత ప్రభుత్వానికి, ప్రజలకు అత్యంత ప్రాధాన్యత అని చెబుతున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో పరిస్థితికి సంబంధించి బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ లామీ, భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మధ్య చర్చ జరిగిందన్నారు. బంగ్లాదేశ్, పశ్చిమాసియాలో పరిస్థితి పురోగతిపై ఇరువురు నేతలు చర్చించారన్నారు. ఇక బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు రాజకీయ ఆశ్రయం కల్పించే అంశంపై విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. తక్కువ వ్యవధిలో భారత్‌కు వస్తామని షేక్ హసీనాకు సమాచారం అందించినట్లు మా విదేశాంగ మంత్రి ఇప్పటికే తెలిపారన్నారు. బంగ్లాదేశ్ విషయానికి వస్తే.. హింసాకాండ కొనసాగుతుందన్నారు.

## హైదరాబాద్ మహానగరం సిగలో మరో మణిహారం..!



సుదినం న్యూస్ : తెలంగాణలో పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రితోపాటు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు ఈ పర్యటనలో పాల్గొంటున్నారు. అమెరికాలో అధికారిక పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి వరస భేటీలు నిర్వహిస్తూ బిజీబిజీగా గడుపుతున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రప్రభుత్వం మొత్తం 8 కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఒప్పందాలు చేసుకున్న కంపెనీల్లో కాగ్నిజెంట్, వాల్ష్, ఆర్సీసీఎం, స్వచ్ఛ్ బయో, ట్రైజిన్, %ఎజూా% హెల్త్, కార్నింగ్, వివింట్, స్కాబ్ ఉన్నాయి. డల్లాస్‌లో సీఎం బృందంతో జరిపిన చర్చలలో హైదరాబాద్‌లో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు చార్లెస్ స్క్వాబ్ కంపెనీ ముందుకొచ్చింది. ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో ప్రపంచంలో చార్లెస్ స్క్వాబ్ పేరొందిన సంస్థ. హైదరాబాద్‌లో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు ఈ కంపెనీ ఆసక్తి చూపుతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. భారత్‌లోనే ఈ కంపెనీ నెలకొల్పే మొదటి సెంటర్ ఇదే కావటం విశేషం. హైదరాబాద్‌లో ఈ కంపెనీ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామన్నారు. త్వరలోనే ఈ కంపెనీ ప్రతినిధులు హైదరాబాద్ వస్తారని సీఎం ప్రకటించారు. పెట్టుబడులకు సంబంధించి ప్రభుత్వంపై వస్తున్న విమర్శలను రాష్ట్ర ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ ఖండించారు. కంపెనీలతో అన్ని విషయాలు పరిశీలించిన తర్వాతే సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. డాలస్‌లో పెట్టుబడుల సమావేశాలు ముగించుఉన్న తెలంగాణ సీఎం బృందం శాన్‌ఫ్రాన్సిస్కోకు చేరుకుంది. ఇక్కడ ఆపిల్ సంస్థ హెడ్ క్వార్టర్స్‌ను సీఎం రేవంత్ రెడ్డి సందర్శిస్తారు. అనంతరం పలు కంపెనీల సీఈవోలతో సీఎం రేవంత్ రెడ్డి బృందం సమావేశమై పెట్టుబడులపై చర్చించనుంది.

# ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు




రామంతాపూర్, ఆగస్టు 8 ( తెలుగు తేజం ):రామాంతపూర్ డివిజన్ రవీంద్రరెడ్డి నగర్ లో గురువారం ప్రతిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ,జిఆర్బిఎస్, ఈసీజీ,వెయిట్ చెకింగ్,2డి ఎకో టెస్టులు చేశారు.కాలనీలలో ఉండే నిరుపేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని మాజీ కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కృష్ణా రెడ్డి ,మహేందర్ , సూరం శంకర్ ,సాగర్,వెంకటాచారి ,సోమయ్య, సతీష్ ,రమేష్ ,ధనుంజయ్,నాగేష్,సోమేశ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాంకాళీఅమ్మ ,ఈదమ్మ ఆలయాలలో రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతుల పూజలు




ఉప్పల్, ఆగస్టు 8( తెలుగు తేజం ):ఉప్పల్ లోని మహాంకాళీఅమ్మ ఈదమ్మ ఆలయాలలో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ,కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పూజలు చేశారు. బోనాలను పురస్కరించుకొని గురువారం ఉదయాన్నే అమ్మవార్లను రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

# ఎస్ఆర్సీ 5 వ వార్షికోత్సవం: ముఖ్యఅతిథిగా హాజరైన పరమేశ్వర్‌రెడ్డి





ఏ ఎస్ రావు నగర్, ఆగస్టు 8 (తెలుగు తేజం): సైంటిఫిక్ రీసెర్చ్ అండ్ కమ్యూనిటీ రీసెర్చ్ సంస్థ 5వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఏఎస్ రావు నగర్ డివిజన్ సాకేత్ టవర్ దెగ్గర జరిగిన సంస్థ వార్షికోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్, ఎస్ఆర్సీ సంస్థ యజమాని శ్రీహరితో కలిసి కేక్ కట్ చేశారు . సంస్థ యజమాని శ్రీహరి, మిగతా ఉద్యోగులకు ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో వార్షికోత్సవాలు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సీతారామ్ రెడ్డి ,కేశెట్టి ప్రసాద్ ,పెద్ది శీను ,విట్టల్ నాయక్ ,లింగం ,రాకేష్ యాదవ్ ,సత్యనారాయణ ,భూపాల్ రెడ్డి ,సుంకు శ్రీకాంత్ రెడ్డి ,నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి





**-గ్రేటర్ కమిషనర్ ఆమ్రపాలికి వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి వెంకట్రావు, రాజ్యలక్ష్మి**

**హబ్సిగూడ, ఆగస్టు 8( తెలుగు తేజం ):** జిహెచ్ఎంసి కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి,రాజ్యలక్ష్మి, తదితరులు గురువారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలిని వారి కార్యాలయంలో కలిసి డివిజన్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం కేవలం ఫోటోలకే పరిమితం అయిందని దానివల్ల ప్రజలకు ఎటువంటి పనులు ముందుకు సాగడం లేదని వారు తెలిపారు. డివిజన్లో గత మూడు సంవత్సరాల నుంచి సమస్యలు ఎన్నో పేరుకుపోయాయని. ఎన్ని సార్లు చెప్పినా వాటికి నిధులు ఇవ్వడం లేదని ఇప్పటికైనా ప్రత్యేకనిధులు కేటాయించి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కమిషనర్ ను కోరారు. ప్రజల దగ్గర ముక్కపిండి ట్యాక్సులు వసూలు చేస్తున్నారని కొత్త పద్ధతిలో డ్రోన్ కెమెరాలు పెట్టి మరీ టాక్సీ వసూలు చేసే కార్యక్రమాన్ని చేస్తామన్నారు కానీ ,ట్యాక్సీలు కట్టే ప్రజలకి కనీస సౌకర్యాలు లేక వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.కుక్కల బెడద, దోమల బెడద, డ్రైనేజీ సమస్య, రోడ్ల సమస్య, విపరీతంగా ఉందని వాటన్నిటిని త్వరలోనే పరిష్కరించాలని కమిషనర్ కి కార్పొరేటర్లు వినతిపత్రం అందజేశారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత :కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్



చిలుకానగర్, ఆగస్టు 8( తెలుగు తేజం ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛ ధనం పచ్చదనం గురువారం 4వ రోజు



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా గీత ప్రవీణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చిల్కానగర్ డివిజన్లోని సాయిరాం నగర్ కాలనీలో జిహెచ్ఎంసి అన్ని విభాగాల అధికారులతో కలిసి నాలా పూడికతీత పనులను పర్యవేక్షించారు, కాలనీవాసులు బస్తీ వాసులు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పర్యావరణాన్ని కచ్చితంగా కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని అన్నారు.నాలాలల్లో వ్యర్థ పదార్థాలు వేయొద్దని ప్రతి



ఒక్కరికి అవగాహన కల్పించాలని ప్రతి వర్షపు నీరు కాలువల ద్వారా చెరువులకు చేరే విధంగా అధికారులన్నీ ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కొక్కొండ జగన్ , ముద్దాం శ్రీనివాస్ యాదవ్, బాలు గౌడ్ ,బంటి గౌడ్, జిహెచ్ఎంసి శానిటేషన్ డి.ఈ. చందన, సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం డి.ఈ. నిఖిల్ రెడ్డి, ఏ.ఈ. రాజ్ కుమార్ , సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాబీర్ పాషా,నందగోపాల్ ,ప్రకాష్ శివ ,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ సర్కిల్ కార్యాలయం శ్రీ విజయ దుర్గా ఆలయంలో ఘనంగా బోనాలు




ఉప్పల్, ఆగస్టు 8 ( తెలుగు తేజం ): ఉప్పల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గల శ్రీ విజయ దుర్గ ఆలయంలో గురువారం ఘనంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఆలయాన్ని అత్యంత వైభవంగా ముస్తాబు చేశారు. బోనాల సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులు సిబ్బంది శ్రీ విజయ దుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు పలువురు అధికారులను ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్డిప్యూటీ కమిషనర్ జి ఆంజనేయులు, ఈ.ఈ.ఎల్ నాగేందర్ నాయక్, టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకటరమణ, డి ఈ చందన ప్రాజెక్ట్ ఆఫీసర్ రమాదేవి, డి ఈ నాగమణి, ఏఈ. శ్వేత శ్రీ, రాజ్ కుమార్, టీపీఎస్ సురేష్,వివిధ విభాగాల సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# కిషోర్ కుమార్ కు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్

జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కిషోర్ కుమార్ గురువారం హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి పదోన్నతి కల్పిస్తూ ఆదేశాలు జారీ చేయగా సీఐ సుధీర్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ లోగో పట్టిని కిషోర్ కుమార్ కు అమర్చి అభినందించారు. హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందడంపై కిషోర్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.



# శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో నాలుగవ రోజు స్వచ్ఛధనం పచ్చదనం

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి




పట్టణ కేంద్రంలో నాలుగవ రోజు స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాల్సిన జాగ్రత్తగా గురించి సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డాక్టర్ రేవతి, వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఉపాధ్యాయులు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో పర్యటించిన ఎస్పీ చెన్నూరి రూపేష్



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ గురువారం పర్యటించారు. మోడల్ స్కూల్ సమీపంలోని సర్వే నెంబర్ 284లో గతంలో పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన ఎకరం స్థలాన్ని ఎస్పీ సిబ్బందితో పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశ్రమ ప్రతినిధులతో పోలీస్ స్టేషన్ ప్లానింగ్ నక్షను పరిశీలించారు. త్వరలో ప్రజలకు మరింత చేరువగా సేవలను అందటించేందుకు అధునాతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# అంబేద్కర్ స్టేడియంలో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛధనం పచ్చదనం 75వ మహోత్సవం

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట అంబేద్కర్ స్టేడియంలో యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం 75 వ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగినది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, మరియు డి సి ఐ సి అధ్యక్షులు మరియు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ జన సంక్షేమ శాఖ అధికారి సలీం, ఖాజాబీ గర్ల్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ సునీత మేడం తదితరులు ప్రసంగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ డ్రైనేజీలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఇంటి యొక్క పరిస ప్రాంతాలలో చెత్తాచెదారం పాడేయకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే డెంగు మరియు మలేరియా దోమల వ్యాప్తికి అవకాశం కల్పించినట్టు అవుతుందని ప్రతి ఒక్కరూ కూడా వీలైనంతగా మొక్కలు నాటి పచ్చదనంను అందించాలని అదేవిధంగా సీజనల్ వ్యాధుల



పట్ల జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

# స్వచ్ఛధనం - పచ్ఛధనం

**సీజనల్ వ్యాధుల నివారణకు విద్యార్థి విద్యార్థినీ లకు అవగాహన కార్యక్రమం కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,**

మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి శివకుమార్ :మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో 23వ వార్డు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రభుత్వం చేపట్టిన %-%స్వచ్ఛదనం-పచ్ఛదనం' కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ పాల్గొని వార్డులోని సెయింట్ ఫ్యాక్టీస్ హైస్కూల్ మైదానంలో విద్యార్థిని,విద్యార్థులకు సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన నివారణ చర్యలపై విద్యార్థి,విద్యార్థినీలకు అవగాహన కల్పించిన కౌడే మహేష్ కురుమ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా దోమల వలన కలిగే డెంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి,ఎక్కడా కూడా నీరు నిలవకుండా వార్డు పరిధిలో ఆయా బస్తీ,కాలనీ పరిధిలో దోమల వ్యాప్తి నివారణకు ఫాగింగ్,బ్లీచింగ్ పౌడర్,ఆయిల్ బాల్స్, కెమికల్ స్ప్రే వంటి చర్యలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.అదే విధంగా పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తించాలని, తాగునీరు



కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.అదే విధంగా పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ కోసం మనమందరం కృషి చేయాలని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేసారు, ఈ కార్యక్రమం లో మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు ఆఫీసర్ పవన్,ఆర్పీ అనిత, సెయింట్ ఫ్యాక్టీస్ హైస్కూల్ కరెస్పాండెంట్ సుబ్బ రామిరెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ రాజు యాదవ్,మేడ్చల్ మున్సిపల్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు నాయకులు,కార్య కర్తలు, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఓ.ఎస్.డి ను ఆశ్రయించిన బీసీవై పార్టీ ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ న్యూఢిల్లీ, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ఓ.ఎస్.డి ని కలిసి స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చడంలో 108 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయాలని విజ్ఞప్తి పత్రాన్ని అందజేసిన బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్, ఉమ్మడి మెదక్ జిల్లా టిఎంఆర్పిఎస్ అధ్యక్షులు కొలుపుల రత్నయ్య, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ పార్లమెంట్ కాంటెస్టెంట్ ఎంపీ సాయ గౌడ్. ఈ సందర్భంలో బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ వినతి పత్రం ద్వారా ఆవేదనను వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో స్వాతంత్ర సమరయోధులు స్వతంత్ర ఉద్యమంలో ప్రాణ త్యాగాలు లెక్కచేయకుండా స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన వారి కళలను ఆశయాలను నెరవేర్చుట కోసం ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగలయ్య గౌడ్ వె- ‍ంమోరియల్ ట్రస్ట్ ను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేశామని ఈ యొక్క ట్రస్ట్ కు 108 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి తెలంగాణ రాష్ట్రంలో దేశభక్తి భావాన్ని పెంపొందించే దశ దిశలలో ముందుకు కొనసాగడానికి సంపూర్ణ సహాయ సహకారాలు ఉండాలని ఇట్టి కార్యక్రమాలకు స్వాతంత్ర సమరయోధుల విలువలు తెలవకుండా అడ్డుపడుతున్నటువంటి దుండగులను కఠినంగా శిక్షించే విధంగా కొత్త చట్టాలను రూపొందించాలని కొనియాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వ యంత్రాంగంలో స్వాతంత్ర సమరయోధుల విలువలు తెలియకుండా మూర%ంంగా వ్యవహరించిన, పనులను అడ్డుకుంటున్న ప్రభుత్వ రెవెన్యూ ఉద్యోగుల ఛాయాచిత్రాలను, వార్తాపత్రిక నివేదికలను దృష్టిలో ఉంచుకొని జీవిత యావగారా జైలు శిక్ష విధించే విధంగా చట్టాలను రూపొందిస్తేనే ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతికి చోటుండదని తెలియజేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమర-యోధుల ఆశయాల కోసం పోరాడుతున్న తెలంగాణ ప్రజలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఓ.ఎస్.డి ను ఆశ్రయించిన బీసీవై పార్టీ ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ న్యూఢిల్లీ, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ఓ.ఎస్.డి ని కలిసి స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చడంలో 108 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయాలని విజ్ఞప్తి పత్రాన్ని అందజేసిన బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్, ఉమ్మడి మెదక్ జిల్లా టిఎంఆర్పిఎస్ అధ్యక్షులు కొలుపుల రత్నయ్య, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ పార్లమెంట్ కాంటెస్టెంట్ ఎంపీ సాయ గౌడ్. ఈ సందర్భంలో బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ వినతి పత్రం ద్వారా ఆవేదనను వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో స్వాతంత్ర సమరయోధులు స్వతంత్ర ఉద్యమంలో ప్రాణ త్యాగాలు లెక్కచేయకుండా స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన వారి కళలను ఆశయాలను నెరవేర్చుట కోసం ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగలయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ ను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేశామని ఈ యొక్క ట్రస్ట్ కు 108 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి తెలంగాణ రాష్ట్రంలో దేశభక్తి భావాన్ని పెంపొందించే దశ దిశలలో ముందుకు కొనసాగడానికి సంపూర్ణ సహాయ సహకారాలు ఉండాలని ఇట్టి కార్యక్రమాలకు స్వాతంత్ర సమరయోధుల విలువలు తెలవకుండా అడ్డుపడుతున్నటువంటి దుండగులను కఠినంగా శిక్షించే విధంగా కొత్త చట్టాలను రూపొందించాలని కొనియాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వ యంత్రాంగంలో స్వాతంత్ర సమరయోధుల విలువలు తెలియకుండా మూర%ంంగా వ్యవహరించిన, పనులను అడ్డుకుంటున్న ప్రభుత్వ రెవెన్యూ ఉద్యోగుల ఛాయాచిత్రాలను, వార్తాపత్రిక నివేదికలను దృష్టిలో ఉంచుకొని జీవిత యావగారా జైలు శిక్ష విధించే విధంగా చట్టాలను రూపొందిస్తేనే ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతికి చోటుండదని తెలియజేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల ఆశయాల కోసం పోరాడుతున్న తెలంగాణ ప్రజలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇద్దరు బడి బయట బాలికలు కస్తూరిబా పాఠశాలకు.డి అంజయ్య మండల విద్యాధికారి.



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన విభూతి సునీత 13 సంవత్సరాలు లక్ష్మీ 16 సంవత్సరాలు సునీత 8వ తరగతి పూర్తి చేసి బడి మానివేసింది. లక్ష్మీ 10వ తరగతి పూర్తి చేసి ఇంటర్లో ప్రవేశం తీసుకోలేదు. పేదరికంఆర్థిక కారణాలు, బాలికల సంరక్షణ, చదివిలువ తెలువకపోవడం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం వల్ల చదువు మానివేసి గ్రామంలోనే తల్లిదండ్రులకు సాయం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఆత్మకూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి తెలుసుకొని విశ్రాంత మండల విద్యాధికారి డి అంజయ్యకు తెలపడం జరిగింది. ఇప్పటికే విద్య సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు కావస్తుంది. పాఠశాలలో కళాశాలలో సీట్లు దొరకడం కొంచెం కష్టమైన పని, అయినా ఈ విషయాన్ని జిల్లా సమగ్ర శిక్ష అధికారి సుప్రియ మరియు మాధవి లతో విశ్రాంతి మండల విద్యాధికారి డి అంజయ్య చర్చించి చివరకు రాయికోడ్ కస్తూరిబా పాఠశాలలో సునితను 9వ తరగతిలో లక్ష్మిని ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎం పి హెచ్ డబ్ల్యు కోర్సులో సీట్లు ఒప్పించారు. అలాగే సునీత లక్ష్మీ తల్లిదండ్రులైన రాజు,






శంకరమ్మకు మరియు సునీతకు లక్ష్మికి బాలికలకు కౌన్సిలింగ్ ఇచ్చి బాలికల చదువు విలువ తెలిపి, విద్యార్థి చట్టం 2009, బాల కార్మికుల హక్కు చట్టం 2005, తెలిపి ఇద్దరు బాలికలను రాయకోడు కస్తూరిబా పాఠశాలలో చేర్పించడం జరిగింది. వీరికి హాస్టల్ వసతి పాఠ్యపుస్తకాలు దుస్తులు అందించడం జరిగింది. ఇద్దరినీ పాఠశాలలో చేర్పించడానికి కృషి చేసిన సమగ్ర శిక్ష అధికారులు సుప్రియ, మాధవికి, రాయికోడ్ ప్రత్యేక అధికారికి, మరియు ఆత్మకూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణికి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ మాత ఘట్టమ్మ దేవతా స్థిర విగ్రహ ప్రతిష్ట

**కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి యం. పద్మ దేవేందర్ రెడ్డి.**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: గురువారం నాడు మెదక్ పట్టణంలో కొలిగడ్డ వీధిలోని శ్రీశ్రీశ్రీ మాత ఘట్టమ్మ దేవతా స్థిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి గారు, అనంతరం ఆలయ అర్చకులు దేశాయిపేట లింగమూర్తి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు,అనంతరం కోలిగడ్డ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చింతకుంట లచ్చయ్య,ముదిరాజ్ సంఘం నాయకులు ఇప్ప కిషన్, నాగులు, దుర్గాపతి, శివరాజు, రాంకిషన్, మల్లేశం,కిషన్, అంజయ్య, కుమార్, అరుణ్ లు పద్మ దేవేందర్ రెడ్డి గారిని శాలువాతో సన్మానించి మెమొంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి , మున్సిపల్



కౌన్సిలర్లు కృష్ణారెడ్డి మామిళ్ల ఆంజనేయులు ఆర్కే శ్రీనివాస్,జయరాజ్, మాజీ కౌన్సిలర్ రబ్బి దివాకర్, నాయకులు ప్రభు రెడ్డి,లింగారెడ్డి,గోపాల్, చంద్రశేఖర్, మోచి. కిషన్, అంజా గౌడ్ కిష్టయ్య, మోహన్ నవీన్, మల్లేశం, చందు పాషా తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ వీధి కుక్కల బెడద నివారణకు చర్యలు.

## కమీషనర్ బట్టు నాగిరెడ్డి, కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.

మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి శివకుమార్ :మేడ్చల్



జిల్లా కేంద్రంలోని మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో వీధి కుక్కల బెడద నివారణ కార్యక్రమం చేపట్టిన కమీషనర్ బట్టు నాగిరెడ్డి, కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ ఎనిమల్ బర్త్ కంట్రోల్, ఆంటీ రెబ్బీస్ ప్రొగ్రాం ఫర్ స్ట్రీట్ డాగ్స్ వారి సహకారంతో మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కుక్కలను పట్టుకెళ్ళినారు, బ్లూ క్రాస్ టీం వారితో కమీషనర్ బట్టు నాగిరెడ్డి చర్చించి త్వరత్వరగా అన్ని వార్డులో ఉన్న వీధి కుక్కలను పట్టుకెళ్ళాలని ఆదేశించడం జరిగినది.ఈ కార్యక్రమం లో మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ రెడ్డి,23వ వార్డు ఆఫీసర్ పవన్,ఆర్పీ అనిత,మున్సిపల్ సిబ్బంది, మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు నాయకులు,కార్య కర్తలు, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం లో సీజనల్ వ్యాధుల

**పట్ల అవగాహన కల్పించాలి**
**స్వచ్ఛదనం - పచ్చదనం లో ప్రజలు భాగస్వామ్యం కావాలి**
**వర్షాకాలం లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి**



**నీరు నిల్వ ఉండరాదు**
**జ్వరాలు ఉంటే గ్రామ అధికారులకు తెలియజేయండి**
**పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటాము**
**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం. స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు చిన్న శంకరంపేట మండలం లోని గవ్వలపల్లి గ్రామంలో కార్యక్రమాన్ని చేపట్టరు ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛదనం- పచ్చదనం అనే కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పచ్ఛధనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు పాటించాలని, ఇంట్లోని పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్‌హోవస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా మన ఇంటిని



ఎలా శుభ్రంగా ఉంచుతామో అదే విధంగా మన గ్రామాన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యుత్ లైన్లు, త్రాగునీటి సరఫరా పైప్ లైన్లకు దూరంగా అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా మన చుట్టూ ఉండే పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని సూచించారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పారిశుధ్య నిర్వహణ పై ప్రజలకుఅవగాహన కల్పించాలని సూచించారు.%్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ద్వారా ఆరోగ్య మెదక్ జిల్లా సాధ్యమవుతుందని ఆ దిశగా మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను మోతుకుపల్లి మహిపాల్ యాదవ్.

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ యూత్ ఎన్నికలలో శంకరపల్లి మండల పరిది కొండకల్ గ్రామానికి చెందిన మోతుకుపల్లి మహిపాల్ యాదవ్ చేవెళ్ల అసెంబ్లీ య-ూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్నట్లు తెలియజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %%% చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా తనని ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలందరికి అందుబాటులో ఉండి పార్టీ కోసం కృషి చేస్తానన్నారు. ఈ ఓటింగ్ ప్రక్రియ ఆన్లైన్ ద్వారా ఈ నెల 10 తేదీ నుండి సెప్టెంబర్ 10 వరకు జరుగుతుందని తెలియజేశారు. ప్రజలు తనని గెలిపిస్తే ఎల్లవేళల ప్రజల సమస్యలను తెలుసుకొని అందరికీ అండగా ఉంటానని అన్నారు .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రోత్సహించి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కొనియాడారు.

# ప్రభుత్వ భూమి కబ్జాను అడ్డుకోవాలని తాసిల్దార్ కు వినతి

అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:బీరంగూడ గుట్ట కమాన్ ప్రాంతంలో కొంత మంది భూ కబ్జాదారులు అక్రమాలకు పాల్పడుతూ తప్పుడు డాక్యుమెంట్లను సృష్టించి 5వేల గజాల స్థలాన్ని కబ్జా చేసి ప్రహరీ గోడలు నిర్మించినట్లు అమీన్పూర్ తాసిల్దార్ కు గ్రామస్తులు బుధవారం ఫిర్యాదు చేశారు. గ్రామంలోని 993 సర్వే నెంబర్లో 5వేల గజాల ప్రభుత్వ భూమి ఉందని సర్వే రిపోర్టు ప్రకారం హద్దులు నిర్ధారించి వెంటనే కబ్జా చేయబడిన ప్రహరీ గోడను కూల్చివేయాలని విజ్ఞప్తి చేశారు.



# దీక్ష విరమించిన రైతన్నలు



నర్సాపూర్, వాస్తవ తెలంగాణ: కొండపోచమ్మ కాలువ నిర్మాణంతో తమ భూములు కోల్పోతున్నామని నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట రైతులు నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్ష గురువారానికి 26వ రోజులకు చేరుకుంది. విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి దీక్ష స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి వారికి నిమ్మరసం ఇచ్చి రిలే నిరాహార దీక్ష విరమింప చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష పార్టీగా ఉన్న సమయంలో కూడా కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన అండగా ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కొండపోచమ్మ కాలువ నిర్మాణంపై పునరాలోచన చేసే విధంగా కృషి చేస్తామని వారు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సొంత స్వలాభాల కోసం రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ మార్చడం జరిగిందని తెలిపారు. గతంలో భూములు కోల్పోయిన రైతులకు సిద్దిపేట ప్రాంత రైతులకు ఒక రేటు నర్సాపూర్ ప్రాంత రైతులకు ఒక రేటు ఇచ్చిందని తెలిపారు .అప్పుడు నోరు మెదపని నర్సాపూర్ ప్రాంతం బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు రైతుల పట్ల కపట ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని రైతులు అధైర్య పడవద్దు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్,నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వన్, నర్సాపూర్ మండల అధ్యక్షుడు మల్లేష్, రుస్తుంపేట మాజీ ఎంపిటిసి అశోక్, మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రామ గౌడ్, నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీసెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు మనిదీప్,భీమ్, నాయకులు, రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బుద్దాదేవ్ బట్టాచార్యకు సిపియం నివాళి




రామన్నపేట సూర్య ప్రభంజనం : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి,సిపియం కురు వృద్దుడు బుద్దదేవ్ బట్టాచార్య ఆశయాల సాదనకు కృషి చెయాలని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ మండల కార్యాలయంలో బుద్దాదేవ్ బట్టాచార్యకు నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ దేశంలో ముప్పై అయిదు యాబై సంవత్సరాలు సుదీర్ఘ కాలంగా కమ్యూనిస్టు పాలన అందించిన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పదకొండు సంవత్సరాలు సుదీర్ఘంగా పని చేసి ప్రజారంజక పాలన అందించారు. రాష్ట్రంలో పేదలకు అనేక సంస్కరణలు తీసుకువచ్చి నిస్వార్థంగా పోరాడారన్నారు.బుద్దాదేవ్ బట్టాచార్య కలలు కన్న సమసమాజ నిర్మాణం కోసం నేటి యువత కృషి చెయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,నాయకులు బోయిని ఆనంద్,బల్గూరి అంజయ్య,కందుల హనుమంతు,నాగటి ఉపేందర్,గొరిగె సోములు,బోయిని మల్లేశం,ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# విధులు బహిష్కరించిన న్యాయవాదులు.

**జనగాంలోన్యాయవాద దంపతులపై దాడికి నిరసనగా.!**
**దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్.!**

రామన్నపేట సూర్య ప్రభంజనం : జనగాంలో న్యాయవాద దంపతులపై అకారణంగా దాడి చేసిన పోలీసులను కఠినంగా శిక్షించాలని రెండవ రోజు రామన్నపేట కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి తమ యొక్క నిరసనను వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్ మాట్లాడుతూ న్యాయవాదులపై పోలీసులు దాడి చేయడం క్షమించరానిదని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన కోరారు సస్పెండ్ చేయకుంటే ఆందోళనను కొనసాగిస్తామని ఆయన అన్నారు రాష్ట్రంలో ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయని దాడులనుఅరికట్టడంలో పోలీసు యంత్రాంగం విఫలమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కెమ రామదాసు, గాలి లింగయ్య, సత్తయ్య ,శ్రవణ్




కుమార్, మామిడి వెంకట్ రెడ్డి, సీనియర్ న్యాయవాది జినుకల ప్రభాకర్, బి అశోక్ కుమార్, పాల్వంచ జగతయ్య, బర్ల డేవిడ్ యాదాసు యాదయ్య, దినేష్ కుమార్, స్వామి, రమేష్, తదితరులు పాల్గొన్నారు

# ఏ-1 బ్లడ్ డొనేషన్ కోదాడ ఆధ్వర్యంలో మరోసారి రక్తదానం



కోదాడ, సూర్య ప్రభంజనం : రక్తదానం ప్రాణదానం తో సమానం అని ఏ-1 బ్లెడ్ డొనేషన్ అధ్యక్షుడు నజీర్ అన్నారు గురువారం కోదాడలోని సంకల్ప హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కోదాడ మండలం బిక్య తాండ గ్రామానికి చెందిన పేషెంట్ రేణుకకు ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం పడగా %ఐ%-1 బ్లెడ్ డొనేషన్ వ్యవస్థాపకులు నజీర్ ను సంప్రదించారు. గ్రూపులో సభ్యుడైనటువంటి చిలుకూరు మండలం బేతవోల్ గ్రామానికి చెందిన బుడిగే వీరబాబు రక్తదానం చేశాడు. ఈ కార్యక్రమం లో %ఐ%-1 వన్ బ్లడ్ డొనేషన్ అధ్యక్షుడు షేక్ నజీర్ అయేషా ఫౌండేషన్ అధ్యక్షులు ఇమ్రాన్ మరియు గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జియంఆర్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్,బిస్కెట్లు పంపిణీ



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ పట్టణ పరిధిలోనీ సామాజిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో జి.యం.ఆర్ పోచంపల్లి హైవేస్ సిబ్బంది, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అమర్ సింగ్. తొ కలసి రోగులకు పండ్లు, బ్రెడ్లు మరియు బిస్కెట్లు పంపిణీ చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల అనేకమంది సీజనల్ వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ మరియు ప్రైవేటు హాస్పిటల్స్ లో అడ్మిట్ అవుతున్నారు. ఈ సందర్భంగా తూప్రాన్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని అడ్మిట్ అయిన రోగులకు జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ మరియు బిస్కెట్లు అందజేశారు. ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద రోగులను ఆదుకోవడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా వారందరూ త్వరగా కోలుకోవాలని, సకాలంలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ అమర్ సింగ్ . తూప్రాన్ సామాజిక ఆరోగ్య కేంద్ర సిబ్బందిని అభినందించారు.జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన అలవాట్లను కలిగివుండాలని, శుభ్రమైన నీటిని మాత్రమే తాగాలని, ఇంటి చుట్టుపక్కల దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మరియు ఆరోగ్యమే మహాభాగ్యమని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అమర్‌సింగ్ మాట్లాడుతూ రోగులకు బ్రెడ్, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్న జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వచ్ఛదనం పచ్చదనం లో మురికి కాలువలు శుభ్రం



నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాసం, శ్రీమంతం లాంటి కార్యక్రమాలు కొనసాగించడం జరిగింది.నర్సాపూర్ మండల పరిధిలోని మాడాపూర్ గ్రామం పంచాయతీలో గురువారం కార్యదర్శి రవి, సిసి ఆంజనేయులు ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామంలోని మురికి కాలువల శుభ్రం పరిసరాల పరిశుభ్రత చేయడం జరిగిందని అదేవిధంగా అంగన్వాడి కేంద్రంలో మహిళలకు శ్రీమంతం, పిల్లలకు అక్షరాభ్యాసం లాంటి అద్భుత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. దోమల లార్వాను అరికట్టడానికి శానిటైజింగ్ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివో ఏ కృష్ణ విఓ బి లక్ష్మి, అంగన్వాడి టీచర్ రేణుక, మహిళలు తదితరులు

# గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**గ్రామ పంచాయతీ కార్మికుల ఒక్క రోజు సమ్మె**

రామన్నపేట సూర్య ప్రభంజనం: గ్రామ పంచాయతీ కార్మికులకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేసి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గోరిగె సోములు ,గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బందెల భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిఐటీయు ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాపిత ఒక్క రోజు సమ్మె సందర్భంగా స్థానిక రామన్నపేట యంపిడివో కార్యాలయం ముందు సమ్మెలో పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని గత సంవత్సరం జులైలో 24 రోజులు సమ్మె చేస్తే గత ప్రభుత్వం సమస్యలపై స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో కనీస వేతనం అమలు చేస్తామని, మల్టీపర్పస్ రద్దు చేస్తామని, చేప్పి ఇప్పటికీ అమలు చేయడంలేదన్నారు. గత 5 నెలలుగా కార్మికులకు జీతాలు లేక ఇల్లు గడవడం కష్టంగా మారిందన్నారు.వెంటనే పర్మినెంటు ఉద్యోగులుగా గుర్తించి 1 వ పి.ఆర్.సి ప్రకారం 30 శాతం నిధులు గ్రామ పంచాయతి సిబ్బంది జీతాలకు వెచ్చించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు బొడ్డుపల్లి




వెంకటేశం,గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల కార్యదర్శి నకిరేకంటి రాము,జి.పి కార్మికులు ముత్యాల సాయిలు ,దండిగా సైదులు, గాదెల్లయ్య, ఉప్పునూతల నరసింహ, జింకలక్ష్మమ్మ ,కడారి భాగ్య ,బూడిది కలమ్మ ,మంచాల రేణుక ,బల్గురు చందన,గాదె మంగమ్మ ,నకరికంటి వసంత ,ములకలపల్లి జయమ్మ, అవనిగంటి మహేష్ మేడి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు

# పోలీసుల దాడిని నిరసిస్తూ న్యాయవాదుల భారీ ర్యాలీ

**న్యాయవాదులపై దాడి చేసిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలి.**

సూర్య ప్రభంజనం కోదాడ : జనగామ పోలీస్ స్టేషన్ లో న్యాయవాద



దంపతులపై దాడి చేసిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు కోదాడలో బర్ అసోసియేషన్ నాయకులు గురువారం స్థానిక కోర్ట్ నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎస్ ఆర్ కె. మూర్తి మాట్లాడుతూ మహిళా న్యాయవాది అని కూడా చూడకుండా పోలీసులు ఆమెపై దాడికి పాల్పడడం దారుణం అన్నారు. బాధ్యులైన పోలీసులపై క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరలా ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల. నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల. రామిరెడ్డి,హౌ బార్ అసోసియేషన్ సభ్యులు కోదూరు.వెంకటేశ్వరరావు,మంద వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీధర్,ఎస్ కే నాగులపాషా, నవీన్, హేమలత,బాదే.దుర్గ, ధనలక్ష్మి,సీనియర్ న్యాయవాదులు మేకల. వెంకట్రావు, వీ. రంగారావు, సిలివేరు.వెంకటేశ్వర్లు, పాలేటి. నాగేశ్వరరావు, ఈదుల. కృష్ణయ్య, శాస్త్రి, శరత్ బాబు, అబ్దుల్ రహీం,ఉసిరికాయ రవికుమార్, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు , నజీర్, ఉయ్యాల నరసయ్య, దావీదు,రియాజ్, రామకృష్ణ ,నాగుల్ మీరా, వెంకటాచలం, కొండ భీమయ్య, మురళి, శరత్, శ్రీనివాస్ , శ్రావణి సంధ్య న్యాయవాదులుహౌతదితరులు పాల్గొన్నారు

# చిమిర్యాల గ్రామంలో పచ్చదనం - పరిశుభ్రత



**ఎంపీడీవో వివి రామచంద్రరావు**

కోదాడ, సూర్య ప్రభంజనం: కోదాడ మండలంలోని చిమిరాల గ్రామపంచాయతీలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మోటర్ రిపేర్లు మరియు కుక్కలకు టీకాలు వేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివి రామచంద్రరావు, పంచాయతీ సెక్రెటరీ, పశు వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ఇస్కిల్లలో పచ్చదనం కార్యక్రమం





రామన్నపేట సూర్య ప్రభంజనం:రామన్నపేట మండలం ఇస్కిల గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన “స్వచ్ఛదనం - పచ్చదనం” కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలను నాటిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,ఎంపీడీవో యాకుబ్ నాయక్,జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి,జినుకల ప్రభాకర్,పున్న జగన్మోహన్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, నాయకులు గోదాస్ పృథ్వీరాజ్,తిమ్మాపురం మహేందర్ రెడ్డి, జె ల్ల వెంకటేష్, పిట్ట వెంకటరెడ్డి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నా



# ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను ఉదయ్ కుమార్

పుల్కల్, వాస్తవ తెలంగాణ ప్రతినిధి రవికుమార్: సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పుల్కల్ గ్రామానికి చెందిన ఉదయ్ కుమార్ ఆందోల్ అసెంబ్లీ పుల్కల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆందోల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తనని ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలందరికీ అందుబాటులో ఉండి పార్టీ కోసం కృషి చేస్తానన్నారు .ఈ ఓటింగ్ ప్రక్రియ ఆన్లైన్ ద్వారా ఈ నెల 10 నుంచి సెప్టెంబర్ 10 వరకు జరుగుతుందని తెలిపారు. ప్రజలు తనను గెలిపిస్తే ఎల్లవేళలా ప్రజల సమస్యలను తెలుసుకొని అందరికీ అండగా ఉంటానని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రోత్సహించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉదయ్ కుమార్ భీమా వ్యక్తం చేశారు.

# మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ పై అవగాహన

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జాతీయ ఫైలే రియా కార్యక్రమంలో భాగంగా మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్(ఎండీఏ)పై బొల్లారం పారిశ్రామిక వాడలోని స్థానిక థర్మల్ సిస్టమ్స్ పరిశ్రమలో గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి నిర్మల ఫైలేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనందరావు, పరిశ్రమల హెచ్ఆర్లు పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన ఆర్డీవో రమాదేవి




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు : పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమములో బాగంగా మెదక్ లోని తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల భవన్ దగ్గర మెదక్ ఆర్డీవో శ్రీమతి రమాదేవి ఆధ్వర్యములో మొక్కలు నాటటం జరిగింధీ ఇట్టి కార్యక్రమములో గురువారం ఆర్డీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఒక్క మొక్క నాటిన పచ్చదనం సంతరీచుకుంటుంది వర్షాలు సంవృద్ధిగా కూరస్థాయి అన్నారు ఇట్టి కార్యక్రమములో , మెదక్ తహసీల్దార్ శ్రీనివాస్ , ట్రెసా అధ్యక్షుడు మహేందర్ గౌడ్ , డి ఏ ఓ . గిర్దావర్ లక్ష్మణ్ తో పాటు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఆర్డీవో కార్యాలయ సిబ్బందితో మొక్కలు నాటటం జరిగిందని ఆర్డీవో రమాదేవి తెలిపారు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794